క్లుప్తంగా

మైలారంలో దంత వైద్య శిబిరం



ధర్పల్లి: మండలంలోని మైలారం గ్రామంలో శుక్రవారం రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్, శీను నాయక్ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి, దంత సంరక్షణపై అవగాహన కల్పించారు. జీపీ స్పెషల్ ఆఫీసర్ రామ్ ప్రసాద్, ఎస్టీటీయూ మండల అధ్యక్షుడు గంగాధర్, హెచ్ఎం రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



నిజామాబాద్‌నాగారం: నగరంలోని సెయింట్‌జూడ్స్ స్కూల్ విద్యార్థులు ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయి అండర్–14 హ్యాండ్‌బాల్ బాలికల జట్టుకు ఎంపికయ్యారు. ఈనెల 27 నుంచి 30 వరకు ఛత్తీస్‌ఘడ్‌లో జరిగే పోటీల్లో విద్యార్థులు కృష్ణ, సహజ పాల్గొననున్నారు. ఈసందర్భంగా క్రీడాకారులను, వ్యాయమ ఉపాధ్యాయులు సుమన్‌చౌహన్, కిషోర్‌లను కరస్పాండెంట్ రాణి, ప్రిన్సిపాల్ అభినందించారు.

వైద్య సిబ్బందిని నియమించాలి

ఆర్మూర్‌టౌన్: ప్రభుత్వ ఆస్పత్రిలో సరిపడ వైద్య సిబ్బందిని నియమించాలని సీపీఎం ఆర్మూర్ డివిజన్ కార్యాదర్శి పల్లపు వెంకటేష్ అన్నారు. పట్టణంలోని ఏరియా ఆస్పత్రిని శు క్రవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. ఏరియా ఆస్పత్రిలో వైద్య సిబ్బంది 19మందికి గాను కేవలం ఇద్దరు మాత్రమే పర్మినెంట్ డాక్టర్లు, తాత్కాలికంగా ఏడుగురు విధులు నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆస్పత్రి సమస్యలను పరిష్కరించాలన్నారు. నాయకులు భూమన్న, రవి, కుల్దీప్‌శర్మ, ఓంకార్, చింటూ, రవి బాబు, రఫిక్, కనకయ్య పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలి

ఆర్మూర్‌టౌన్: రాష్ట్రంలో ప్రయివేట్, కార్పొరేట్ ఆస్పత్రుల ఫీజుల దోపిడీని అరికట్టాలని ప్రోగ్రెసిస్ యూత్ లీగ్(పీవైఎల్), ప్రగతిశీల మహిళ సంఘం (పీఓడబ్ల్యూ) నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో శుక్రవారం పీవైఎల్, పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సంబంధించిన గోడపత్రులను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయా సంఘాల ప్రతినిధులు సత్తెమ్మ, అనిస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరిపడ వైద్య సిబ్బంది లేకపోవడంతో ప్రజలకు సరైన వైద్య సేవలు అందడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి సర్కార్ ఆస్పత్రుల లో సౌకర్యాలు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు పద్మ, లక్ష్మీ, రవి, మనోజ్, గంగాధర్, శ్రీనివాస్ ఉన్నారు.

బేబీ ఫీడింగ్ క్యాబిన్ ప్రారంభం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో బేబీ ఫీడింగ్ క్యాబిన్ (చంటి పిల్లలకు పాలిచ్చు గది)ని ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం సరస్వతీ ప్రారంభించారు. లయన్స్ అధ్యక్షుడు, పృథ్వీరాజ్, కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి నారాయణగౌడ్ సొంత డబ్బులుతో క్యాబిన్ ఏర్పాటు చేయడం సంతోషకరమని వారు అన్నారు. డిపో మేనేజర్ రవికుమార్, ఆర్‌సీ డీకే రాజేష్, చేపూర్ గణేష్, సుధీర్‌బాబు, విజయానంద్ పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీకి గిరిజనుల భూములా?

ఆర్మూర్‌టౌన్: ఫార్మా కంపెనీలకు గిరిజన, దళిత, బీసీ వర్గాల భూములే కావాలా? భూస్వాముల భూములు పనికిరావ అని సీపీఐ ఎంఎల్‌మాస్‌లైన్ రాష్ట్ర కార్యావర్గ సభ్యుడు ప్రభాకర్ ప్రశ్నించారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దౌర్జన్యంగా గిరిజనుల భూములను ఫార్మా కంపెనీ కోసం తీసుకోవడం అప్రజాస్వామ్యమన్నారు. లగచర్ల గిరిజనులపైన అర్ధరాత్రి పోలీసుల దౌర్జన్యాన్ని ఖండిస్తున్నామన్నారు. గిరిజన రైతులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని, బలవంతంగా భూములు లాక్కొవద్దని డిమాండ్ చేశారు. నాయకులు దేవారం, సత్య, నరేందర్, అనీష్, అరవింద్, మనోజ్ పాల్గొన్నారు.

శుద్ధీకరణ పనుల పరిశీలన

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మల్లారెడ్డి చెరువు శుద్ధీకరణ పనులను శు క్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లా వణ్య పరిశీలించారు. చెరువులో ఉన్న కాలుష్యంను తగ్గించి ప్రజలకు ఉపయోగపడేవిధంగా ఢిల్లీకి చెందిన లిక్విట్ ట్రీస్ స్వచ్ఛందసంస్థ పనిచేస్తుందని శాస్త్రవేత్తలు అంతి ఆచార్య, పాటిల్ అన్నారు. స్థానిక నాయకులు ఉన్నారు.

అస్తవ్యస్తంగా తహసీల్ కార్యాలయాలు

- ఎక్కడ పడితే అక్కడ చెత్తాచెదారం
- అడుగడుగునా అపరిశుభ్ర వాతావరణం



నార్త్ తహసీల్ కార్యాలయంలో ఉపయోగంలోలేని వస్తువులు, చెత్తాచెదారం

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని పాత మున్సిపాలిటీ భవనంలో కొనసాగుతున్న సౌత్, నార్త్ రెవెన్యూ కార్యాలయాలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. ఎక్కడపడితే అక్కడ చెత్తచెదారం దర్శనమిస్తోంది. అసలు ప్రభుత్వ కార్యాలయాలేనా? అనే అనుమానం కలిగేలా అక్కడి వాతావరణం ఉంది. నిత్యం ఎంతో మంది వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వస్తుంటారు. మొదటి అంతస్తులో కొనసాగుతున్న నార్త్, సౌత్ కార్యాలయాలకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. మెట్లపైన అపరిశుభ్రత ఇబ్బందికరంగా మారింది. మొదటి అంతస్తులో కూడా ఎక్కడి చెత్త అక్కడే ఉంది. శుభ్రం చేసేవారు కరువయ్యారు. దుర్గంధం వస్తుండడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. స్వచ్ఛ భారత్ పేరిట వివిధ కార్యక్రమాలు చేపట్టిన అధికారులు తమ కార్యాలయంలోనే విచ్చలవిడిగా చెత్త దర్శనమివ్వడంతో మండి పడుతున్నారు. గోడలపై ఉమ్మివేయడం , మెట్లపైనే తాగి పడవేసిన టీకప్పులు ఉండడం నార్త్ కార్యాలయం పక్కనే పాత పేపర్లు , గోడలపై ఉమ్మివేయడంతోపాటు చెత్తాచెదారం పేరుకుపోయి ఉంది. కార్యాలయాలకు వచ్చే వారు అక్కడ నిలబడాలంటేనే జంకుతున్నారు. ఉద్యోగులు సైతం మధ్యాహ్న భోజనం చేయడం ఇబ్బందికరంగా ఉందని బయటకు వెళ్లి భోజనం చేస్తున్నారు. కార్యాలయంలో మూత్రశాలలు లేకపోవడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. తాగేందుకు నీరు కూడా అందుబాటులో లేదు.



మెట్లపై చెత్తాచెదారం



కార్యాలయంలోని గోడపక్కన చెత్త, అపరిశుభ్ర వాతావరణం

పరిశుభ్రత పాటించాలి



కార్యాలయంలో పరిశుభ్రత పాటించాలి. పరిశుభ్ర వాతావరణం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. కనీస సౌకర్యలు లేకపోవడం చాలా దారుణం. ప్రభుత్వ కార్యాలయాలు ఇలా కొనసాగితే ఎలా? అధికారులు దృష్టి సారించాలి.

– సత్యం, సాయినగర్‌వాసి

నరికినా.. చిగురిస్తా..

రెంజల్ మండలం కందకుర్తి వద్ద గతంలో ఓ చెట్టును మధ్యలో నుంచి కొట్టివేశారు. దీంతో చెట్టు మొత్తం ఎండిపోయింది. కానీ చెట్టు అక్కడితో ఆగిపోకుండా నరికివేసిన దాని నుంచి మొక్కలుగా చిగురిస్తుంది. ఈ దృశ్యం రోడ్డు వెంబడి వెళ్లేవారిని ఆకట్టుకుంటుంది.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్



రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం





మంచిప్పలో సీఎం, రూరల్ ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహిస్తున్న నాయకులు.. సిరికొండలో..

మోపాల్: రాష్ట్రంలో రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ఇచ్చిన మాట ప్రకారం రూ.500 బోనస్ విడుదల చేసిందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని మంచిప్ప గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు, రైతులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చిందన్నారు. నాయకులు నిమ్మల ముత్యంరెడ్డి, తూర్పు రాజేష్, సాయిరాం, భూపతిరెడ్డి, వడ్ల నరేందర్, మోహన్‌రెడ్డి, గొల్ల సాయిలు, దేవిదాస్, రైతులు పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంతో పాటు కొండాపూర్, తూంపల్లిలో కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన మేరకు సన్న వడ్లకు బోనస్ డబ్బులు చెల్లింపులు చేస్తుండటంపై వారు హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డి చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు బాకారం రవి, ఎర్రన్న, ఏఎంసీ డైరెక్టర్లు సంపత్‌రెడ్డి, ముత్తెన్న, చందర్‌నాయక్, సంతోష్, జనార్దన్, నర్సింగ్, మల్లేష్ యాదవ్, సంతోష్‌నాయక్, మోజీరాం, జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ నమోదు పక్కాగా చేపట్టాలి



మోపాల్‌లో డాటా ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న అధికారులు

నిజామాబాద్ సిటీ: సమగ్ర ఇంటింటి సర్వే ఆన్‌లైన్ నమోదును పక్కాగా నిర్వహించాలని నగర మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శంకర్ సూచించారు. నిజామాబాద్ బల్దియా కార్యాలయంలో శుక్రవారం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే డాటా ఆన్‌లైన్ నమోదును ఆయన పరిశీలించారు. కంప్యూటర్ ఆపరేటర్లు డాటా ఎంట్రీని తప్పులు లేకుండా చేయాలని ఆయన సూచించారు. ఇప్పటి వరకు 1000 గృహాల ఆన్‌లైన్ నమోదు పూర్తిచేసినట్లు అడిషనల్ కమిషనర్ శంకర్ తెలిపారు. వారం రోజుల్లో నమోదు ప్రక్రియ పూర్తిచేస్తామన్నారు.

మోపాల్: మండలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 95 శాతం పూర్తయ్యిందని, డాటా ఎంట్రీ సకాలంలో పూర్తి చేస్తామని ఎంపీడీవో రాములు నాయక్ తెలిపారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయంలో సర్వే డాటా ఎంట్రీ శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ.. మండలంలో మొత్తం 12057 కుటుంబాలు ఉండగా ఇప్పటికే 11656 కుటుంబాల సర్వే పూర్తయ్యిందన్నారు. శనివారంలోగా సర్వే పూర్తి చేస్తామని, ఈనెలాఖరులోగా డాటా ఎంట్రీ పకడ్బందీగా చేస్తామని తెలిపారు. మొత్తం 38మంది ఆపరేటర్ల ద్వారా డాటా ఎంట్రీ చేపడుతున్నామన్నారు. ఎంపీవో కిరణ్‌కుమార్, సిబ్బంది, ఆపరేటర్లు ఉన్నారు.

పేద జంటలకు వివాహాలు



నిజామాబాద్ సిటీ : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ తన 53వ జన్మదిన వేడుకల సందర్భంగా శుక్రవారం రెండు పేద జంటలకు వివాహాలు జరిపించారు. కొత్త జంటలకు పుస్తెల తాడుతో పాటు కొత్త బట్టలు, అవసరమైన నిత్యవసర వస్తువులు, ఫర్నీచర్ బహుమతిగా అందించారు. సంజయ్ మాట్లాడుతూ.. గత 20 ఏళ్లుగా తాను ఇప్పటి వరకు 200 పేద జంటలకు వివాహాలు జరిపించానన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లోగల తన నివాసంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. అభిమానులు, పార్టీ కార్యకర్తలు బర్త్‌డే కేక్ కట్ చేశారు.

తెలంగాణ యూనివర్సిటీ భూములను రక్షించండి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

నిజామాబాద్‌అర్బన్ : కబ్జాకు గురైన తెలంగాణ యూనివర్సిటీ భూములను రక్షించాలని, యూనివర్సిటీ చుట్టూ ప్రహరీ నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శుక్రవారం నగరంలోని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ మాట్లాడుతూ.. వర్సిటీ భూములను దక్కించుకోవాలని రియల్ ఎస్టేట్స్ వ్యాపారులు కోర్టుకు వెళితే కోర్టు సైతం తెలంగాణ యూనివర్సిటీకి అనుకూలంగా తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. కానీ మిగిలిన 54 ఎకరాల తెయూ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాదారుల నుంచి కాపాడి పూర్తిస్థాయిలో యూనివర్సిటీకి అప్పగించాలని కోరారు. ఈ కేసులో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని యూనివర్సిటీ భూమిని రక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ బాధ్యత తీసుకోవాలని కోరారు. నాయకులు తరుణ్,మహేష్,సజన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యసాయి పల్లకీసేవ



నిజామాబాద్ రూరల్: నగరంలోని నాందేవ్‌వాడలో గల సమితి కార్యాలయంలో శుక్రవారం భగవాన్ సత్యసాయిబాబా పల్లకీసేవను భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం స్వామి వారికి ఓంకారము సుప్రభాత సేవ, నగర సంకీర్తన, భజన సత్సంగము నిర్వహించారు. శనివారం స్వామివారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్లు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

జడ్జిలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన 'బార్'



జడ్జికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బార్ అసోసియేషన్ ప్రతినిధులు

ఖలీల్‌వాడి : నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, నిజామాబాద్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు జన్మదినం సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ బార్ అసోసియేషన్ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకోర్టు ప్రాంగణంలోని జడ్జిల చాంబర్లలో వారిని బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్‌గౌడ్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కలిసి స్వీట్లు అందజేశారు. చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్‌కుమార్ సుబేధార్, బార్ ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, లైబ్రరీ కార్యదర్శి పిల్లి శ్రీకాంత్, న్యాయవాదులు ఆర్ ఎస్ఎల్ గౌడ్, ఆశా నారాయణ, వినయ్‌కుమార్, రవి, చిన్న నాయక్, అపూర్వ, ఉదయ కృష్ణ, ప్రమోద్, శుభం, చుక్కబొట్ల రాజు, కేశవరావు ఉన్నారు.

త్వరలో బడుల్లో ఐఎఫ్‌పీ

బాల్కొండ: ప్రభుత్వ పాఠశాలల్లో బోధన కోసం ఇకనుంచి ఐఎఫ్‌పీ (ఇంటరేక్టీవ్ ఫ్లాట్ ప్యానెల్స్) అందుబాటులోకి రానున్నట్లు ఎంఈవో రాజేశ్వర్ తెలిపారు. బాల్కొండలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం హెచ్‌ఎంలకు, ఉపాధ్యాయులకు ఐఎఫ్‌పీలపై సాంకేతిక నిపుణుడు రాకేశ్ శిక్షణ ఇచ్చారు. హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో శుక్రవారం మాలల సింహగర్జన వాల్ పోస్టర్లను ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా జేఏసీ చైర్మన్ అంగరిప్రదీప్, రాష్ట్ర కో–కన్వీనర్లు ఎడ్ల నాగరాజు మాట్లాడుతూ.. డిసెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించే మాలల సింహగర్జనను జయప్రదం చేయాలన్నారు. జిల్లాలోని మాల మేధావులు, విద్యార్థులు, కులసంఘాల ప్రతినిధులు, ప్రజలు తరలిరావాలన్నారు. జిల్లా కో చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య, దేవదాసు, ఉదయ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నీలగిరి రాజు, అశోక్ భాగ్యవాన్, నగర కమిటీ చైర్మన్ దయాసాగర్, దయానంద్ సోలంకి, విజయ్ సోలంకి, రామచంద్ర, లింగన్న, కిష్టయ్య, నారాయణ, సాదు కరుణాకర్, కిష్టన్న పాల్గొన్నారు.

జీవనభృతి అందించాలి

సిరికొండ: వ్యవసాయ కూలీలకు జీవనభృతి అందించాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని గడ్కోల్‌లో రైతులు, రైతు కూలీలతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మిక, కర్షకుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా ఈ నెల 26 నుంచి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 27న సిరికొండ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసనను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు సాయారెడ్డి, లింబాద్రి, కిషోర్, రాములు పాల్గొన్నారు.



విద్యార్థులకు బ్యాగ్స్ పంపిణీ



నిజామాబాద్‌అర్బన్: కోటగల్లిలోని శంకర్‌భవన్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు స్కూల్ బ్యాగులను శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దాత చింత భార్గవి–ఉదయకిరణ్ పంపిణీ చేశారు. సంస్థ సభ్యులు రామ్మోహన్, శ్రీనివాస్, రజనీకాంత్, హెచ్‌ఎం రాంచందర్‌గైక్వాడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	80,300	వెండి(కిలో)	95,500
22 క్యారెట్స్	74,925		


– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	28	40	గాజరుగడ్డ	50	70
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	30	50
జీరకాయ	30	50	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
జిర్నీసుకాయ	50	80	గోబిగడ్డ	30	60
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	40	60	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	50	70
మెంతికూర	50	70	చామగడ్డ	40	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మెకానిక్ రాకీ (తెలుగు)-10.30 10.20. దేవకినందన వాసుదేవ(తెలుగు)-1.30 7.30. లక్కీ భాస్కర్(తెలుగు)-4.30
స్క్రీన్-3	అమరన్ (తెలుగు) - 10.20. 7.30. 10.30. జిబ్రా (తెలుగు) - 1.30. మెకానిక్ రాకీ (తెలుగు) - 4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అమరన్ (తెలుగు) - 12.00. 3.30. 7.00. 10.30
స్క్రీన్-2	మెకానిక్ రాకీ (తెలుగు) - 11.45. 3.00. 6.15. 9.30
స్క్రీన్-3	మందిర (తెలుగు) - 10.45. కనక మహాలక్ష్మీ (తెలుగు) - 1.30. క (తెలుగు) - 4.00. జిబ్రా(తెలుగు)-7.15 10.40
స్క్రీన్-4	లక్కీ భాస్కర్ (తెలుగు) - 1.00. 7.05. దేవకి నందన వాసుదేవ (తెలుగు) - 4.15. 10.20
లలితామహల్	దేవకి నందన వాసుదేవ (తెలుగు)
దేవి	మెకానిక్ రాకీ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	కంగువ 3డీ (తెలుగు)

ఘనంగా హజ్రత్ కమల్ షా బియాబాని ఉర్సు



నిజామాబాద్ రూరల్: నగరంలోని హజ్రత్ కమల్ షా బియాబాని (ఆర్‌ఏ)లో ఉర్సు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆల్ హజ్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్ సజ్జద్ నషీన్ ఇంటి నుంచి శుక్రవారం సాయంత్రం సందర్ చాదర్ తీసుకుని కంఠేశ్వర్ ప్రాంతంలో ఊరేగించారు. ఈ ఉత్సవాలు రెండు రోజుల పాటు కొనసాగుతాయి. దర్గాకు చెందిన మహ్మద్ అబ్దుల్ ఖాదర్ వంశస్తుడు మహ్మద్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. ప్రతియేటా ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం మహ్మద్ ఖాదర్ వంశస్తులు అందరూ కలిసి ఆల్ హజ్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్‌ను సజ్జద్ నషీన్‌గా ప్రకటించారు. మహ్మద్ అబ్దుల్ అజీజ్, ఖాజామొయినుద్దీన్, జహీర్ హైమద్ ఆలీ, ఆఫీజ్, మోయిజ్, ఖాదీర్, నసీయొద్దీన్, సమీర్, హైమద్ ఆలీ పాల్గొన్నారు.



నెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ

నిజామాబాద్ నాగారం: నాగారంలోని రాజారాం స్టేడియంలో శుక్రవారం చెన్న శ్రీనివాస్ మెమోరియల్ నెట్‌బాల్ టోర్నమెంట్ అండర్–14, అభ్యాస స్కూల్ కరస్పాండెంట్ చెన్న అన్నపూర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలుర విభాగంలో మిట్టాపల్లి ప్రథమ, సుద్దులం ద్వితీయ, అభ్యాస మూడో స్థానంలో నిలిచింది. బాలికల విభాగంలో అభ్యాస స్కూల్ ప్రథమ, తిర్మన్‌పల్లి ద్వితీయ, సారంగాపూర్ తృతీయ స్థానాలు నిలిచాయి. ఈసందర్భంగా క్రీడాకారులను ప్రిన్సిపల్ మాధవి, నెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, కార్యదర్శి రమేశ్, కోశాధికారి గంగాధర్, శ్రీధర్, ఎస్‌టీఏఫ్ ప్రసిడెంట్ ధర్మేందర్, పీఈటీలు నాగరాజు, అనిల్‌కుమార్, జ్యోతి, కవిత, కృష్ణరావు, కుమార్, రమేష్ అభినందించారు. త్వరలో క్రీడాకారులకు బహుమతులను అందజేయనున్నారు.